# Andhra Jyothi

## 2011లో ఇంటర్వ్యూకు హాజరైన గ్రూప్-2 అభ్యర్థులకు 'రీ ఎంట్రీ ఆప్షన్'

హైదరాబాద్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): 1999 నాటి గ్రూప్-2 సర్వీసెస్ నోటిఫికేషన్‌కు సంబంధించి మూడో విడతలో కలిసిన 111 పోస్టులకు 2011లో ఇంటర్వ్యూలకు హాజరైన 222 మంది అభ్యర్థులు మళ్లీ ఆప్షన్ ఇచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) అవకాశం ఇచ్చింది. అప్పట్లో 2కేటగిరీ పోస్టులకు మాత్రమే ఆప్షన్ ఇచ్చుకునేలా ఆదేశాలిచ్చారు. అప్పట్లో ఇంటర్వ్యూలు చేసినా ఆయా పోస్టులను మాత్రం భర్తీ చేయలేదు. ఆ తర్వాత మొత్తం 9 కేటగిరీ పోస్టులకు కూడా ఆప్షన్ ఇచ్చుకునేలా కోర్టు ఆదేశాలిచ్చింది. దీంతో అభ్యర్థులు 'రీ ఆప్షన్ ఎంట్రీ' ఫారం పూర్తి చేసి అక్టోబరు 20లోగా పంపాలని ఏపీపీఎస్సీ కోరింది.